# పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన



తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలన్నది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, సాం స్కృతిక, పర్యాటక శాఖ ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అ న్నారు. ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పిప్పర వాడ లో గురువారం ఇందిరమ్మ ఇళ్లను మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రారంభించారు. లబ్దిదా రులతో కలిసి గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో జీవిం చాలన్నది ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆలోచన అని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుం దన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు : 10


# త్వరలో దెబ్బతిన్న ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు



- వరద బాధితులను, రైతులను అన్ని విధాలు ఆదుకుంటాం
- వరదల వల్ల నష్టపోయిన పం టల వివరాలను సమగ్రంగా సే కరించాలి
- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
- జిల్లాలో వరద నష్టం పై సమీక్ష

# రోడ్డు వేశారు అంతలోనే మరిచారు





- అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు
- ఇక్కట్ల పాలవుతున్న ప్రయాణికులు


3




# మన్నూరు గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్

- 23 ద్విచక్ర వాహనాలు,1 ఆ టో, 1 మాక్స్ స్వాధీనం
- 10 లీటర్ల కల్లు స్వాధీనం.. 2 బెల్ట్ షాపులపై దాడులు
- ప్రజల సంరక్షణ, భద్రతకై క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అం డ్ సెర్చ్)ల నిర్వహణ
- సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ
- 100 మంది సిబ్బందితో ఉద యం 5 గంటల నుండి తనిఖీ లు
- ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచన
- ఆసాంఘిక కార్యకలాపాల ని ర్వాహణ చట్ట వ్యతిరేకంల
- గంజాయి సేవించడం, పండిం చడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరం
- ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహన ప్రమాదాల ను అరికట్టాలని సూచన : ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్

# టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలి

**బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ డిమాండ్**




**మంచిర్యాల, 11, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి ):** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ డిమాండ్ డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతు, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టిజిఎస్పిసి "చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని చేస్తున్నామని, అదేవిదంగా. అందరి అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారన్నారు. మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ముఖ్యంగా 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ షీల్డ్ కవర్లో పేర్కొందని, ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు, తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారని, దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్,.రెండు హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని గౌరవ హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. అప్పుడు పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భారస విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ఎండీ ముస్తాఫా,బెల్లం అరుణ్,సీపల్లి సాగర్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఆడెపు అరుణ్,చెన్నూరు పట్టణ అధ్యక్షులు ఎండీ నాయబ్,వేమనపల్లి మండల అధ్యక్షులు బుర్రి రమేష్ గౌడ్,దాసరి నవీన్, సి ఎచ్ రమేష్,రామిడి లక్ష్మీ కాంత్,చంద్రకిరణ్, బాపు నాయక్,రాజు యాదవ్, చెన్నూరు ప్రసాద్,అజయ్, బి ఆర్ ఎస్ వి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా ఇంజనీర్ కుల్మన్ ఘీసింగ్ నియామకం

**హైదరాబాద్ :** నేపాల్‌లో హింసాత్మక నిరసనలతో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. యువత (జెన్-జి) చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ఓలి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో దేశాన్ని ఎన్నికల వరకు నడిపేందుకు ఏర్పాటైన అపద్ధర్మ ప్రభుత్వ సారథిగా ప్రముఖ ఇంజనీర్, నేపాల్ విద్యుత్ అథారిటీ అధిపతి కుల్మన్ ఘీసింగ్ ఎంపికయ్యారు. దేశంలో విద్యుత్ కోతలకు చరమగీతం పాడిన వ్యక్తిగా, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నేతగా ఆయనకు మంచి పేరుంది.అవినీతి, అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జెన్-జి యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకోగా, నిరసనకారులు పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు చర్చలు జరిగాయి. తొలుత ఖాట్మండు మేయర్ బాలెన్ షా, మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీ పేర్లు బలంగా వినిపించాయి. రాజ్యాంగ, న్యాయపరమైన అడ్డంకులతో పాటు, తన వయసు కూడా సహకరించదని సుశీలా కార్కీ తప్పుకున్నారు. దీంతో అందరికీ ఆమోదయోగ్యుడైన కుల్మన్ ఘీసింగ్‌కు దేశ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు.మంగళవారం నుంచి నిరసనలు ఉగ్రరూపం దాల్చడంతో దేశ పాలనా పగ్గాలను సైన్యం చేపట్టింది. నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ జెన్-జి ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో తమను కూడా భాగస్వాములను చేయాలని కొంతమంది యువకులు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌ను కోరినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## వరద,ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్


**వనపర్తి :** మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఈరోజు కురిసిన భారీవర్షాలకు వరదతో ముంపుకు గురైన లోతట్టు రాజీవ్ గృహ కలప,ఎస్. సి,ఎస్.టి వసతి గృహాలు,జంగిడిపురం,భగీరథ కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రికుంట చెరువు అలుగు పారడం,పీర్లగుట్ట నుంచి వచ్చిన వరదలతో రాజీవ్ గృహ కల్పలో మోకాళవరకు నీళ్లు చేరడంతో ప్రజలను అప్రమత్తం చేసి మిగతా ప్రాంతాలంలో నిలిచిన నీటిని మున్సిపల్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.

## మురికికూపంలో వినాయకుడి విగ్రహాలు

**హైదరాబాద్ :** అత్యంత వైభవంగా హైదరాబాద్‌లో గణపతి శోభా యాత్ర, లక్షలాదిగా గణేష్ విగ్రహాల నిమజ్జనం ఈనెల 6వ తేది ముగిసింది. హుస్సేన్ సాగర్‌లోకి భారీ గణనాథుల విగ్రహాలు, ప్రతీ ఇంట్లో పూజించిన చిన్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తెచ్చి గంగమ్మ ఒడికి సాగనంపారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది. కానీ తాజాగా హుస్సేన్ సాగర తీరంలో ముక్కలుగా , చెత్తకుప్పలో పడిఉన్న గణపతి విగ్రహాలు కలచివేస్తున్నాయి.11రోజులపాటు నిష్టగా వినాయకుడిని పూజించి, స్వామికి చిన్న లోటు జరగకుండా నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇప్పుడు హుస్సేన్ సాగరతీరంలో వినాయకుడి విగ్రహాలు మురికి కూపంలో పడి ఉన్నాయి. చుట్టూ చెత్త, డప్పింగ్ యార్డ్ ను తలపించేలా, వ్యర్థాల మధ్య గణపతి విగ్రహాలు విసిరివేసినట్లుగా పడివున్నాయి. ఇన్నాళ్లు పూజించి నిమజ్జనం తరువాత గణపతికి తీరని అవమానం చేస్తున్నామా అనే వాదనలకు బలం చేకూరుతుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా లక్షా నలభైవేల మండపాలు ఏర్పాటు చేశారు. వినూత్నంగా విగ్రహాలు, ఎత్తైన విగ్రహాలు, అందమైన ఆకృతిలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కానీ దాదాపు ఎక్కువశాతం మండపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలే. ఇప్పుడు అవే విగ్రహాలు నిమజ్జనం తరువాత ముక్కలుగా హుస్సేన్ సాగర్ ఒడ్డున పడిఉన్నాయి. చెత్త కుప్పలో ఇష్టదైవాన్ని విసిరేసినట్లుగా పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మన వీధిలో, కాలనీలో భక్తిశ్రద్ధలతో మొక్కిన గణపతికి ఇప్పుడు ఈ దుస్థితేంటనే ప్రశ్నలు ఆలోచింపజేస్తున్నా యి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగవు, వాటివల్ల సాగర్ లో కాలుష్యం తప్పదు. ఇవన్నీ తెలిసినా , మీడి?యా ద్వారా విపరీతంగా ప్రచారం చేస్తున్నా, మార్పు మాత్రం అంతంత మాత్రమే. ఫలితం ఇదిగో ఇలా బొజ్జగణపతికి భక్తి రూపంలో మనం చేస్తున్నది తీరని పాపం కాదా..? పవిత్రంగా పూజించి ఇలా అపవిత్రంగా విసిరేస్తామా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మట్టి విగ్రహాలు ప్రతీ మండపంలో ఏర్పాటు చేస్తే, ప్రతీ ఇంట్లో మట్టి విగ్రహాలను మాత్రమే పూజిస్తే.. గణేష్ నిమజ్జనం తరువాత హుస్సేన్ సాగర తీరాన ఈ హృదయవిదారక దృశ్యాలు ఉండవు. దేవ దేవుడికి అవమానం జరగదు. మట్టి విగ్రహాలు సాగర్ లో నిమజ్జనం చేసిన కొద్దిసేపటికే కరిగిపోతాయి. కొత్త మట్టి సాగర్ గర్భంలోకి చేరుతుంది. కొత్త మట్టితో నీటి శుద్ధి జరుగుతుంది. భరించలేని కంపుతో హుస్సేన్ సాగర్ వద్ద సందర్శకులు ఇబ్బందులు పడే పరిస్థితులను దూరం చేయవచ్చు. ఇలా అన్నీ తెలిసినా, ఆచరణలో మాత్రం లైట్ తీసుకోవడం వల్ల కెమికల్ కలగలసిన విగ్రహాలతో నీటి కాలుష్యం ప్రతీ ఏడా?ది పెరిగిపోతోంది.విగ్రహాలు అందంగా ఉంటే

## .సిర్పూర్ (టి) మండలం లోని ఓ వాడకు చెందిన ఓ యువతి అదృశ్యం

**కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై కమలాకర్**


date: 11.09.2025,
Cell: 6309261306

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఓ వాడకు చెం దిన ఓ యువతి (19.సం) అదృశ్య మైనట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.ఎస్సై కమలాకర్ తెలిపిన వివ రాల ప్రకారం ఈ నెల 10వ తేదీ రోజున రాత్రి అందాజా 8:30 గంటలకు ఇంట్లో నుండి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ పౌరసరఫ రాల వారి ఆదేశాల మేర కు కాగజ్నగర్, ఇస్గావ్ లోని పలు హెూటల్లో

**రాయితీ సిలిండర్ల పట్టు కున్న స్థానిక తహసిల్దార్ మధుకర్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు**



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్** బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్నగర్ మరియు ఇస్గావ్ లో పలు హెూటల్లో రాయితీ సిలిండ ర్ ల పట్టివేత జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు కాగజ్ నగర్ తాహసిల్దార్ మధు కర్ ఎన్ఫోర్స్మెంట్ అధికా రులతో కలిసి పలు హెూట ళ్లను సందర్శించి తనిఖీ చేస్తున్న సందర్భంలో ఈరోజు మధ్యాహ్నం హెూటళ్ళ పై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో కాకతీయ మెస్, పెట్రోల్ పంప్,శ్రీ అన్నపూర్ణ హెూటల్ ,పెట్రోల్ పంప్.రూమాన్ కళ్యాణి బిర్యానీ,ఆదిత్య పర్మిట్ రూమ్,శ్రీ హెూటల్, మార్కె ట్ ఏరియా,పంకజ్ దాభా ఛ్గమ్,సంగీత హెూటల్ నజ్రుల్నగర్,సలాసర్ స్వీట్ హౌస్,హెూటళ్ళ యజమా నుల అక్రమంగా వినియో గిస్తున్న 17 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకొని సేజ్ చేశామని అన్నారు.వీరిపై చర్యలకు పై అధికారులకు నివేదిక పంపించామని అన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్య రిత్యాచర్యలు తీసు కోవడం జరుగుతుందని తాసిల్దార్ మధుకర్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శ్రీనివాస్, స్థానిక ఆర్ఐ సిద్ధార్థ నాతో కలిసి తహసిల్దార్ మధుకర్ మాట్లాడుతూ! హెూటల్లు, రెస్టారెంట్ లలో కమర్షి యల్ సిలిండర్లను మాత్ర మే వాడాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ రాయితీ సిలిండర్లను దుర్వినియో గం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు.

# రోడ్డు వేశారు అంతలోనే మరిచారు

**అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు**

**ఇక్కట్ల పాలవుతున్న ప్రయాణికులు**

**లోకేశ్వరం సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** రోడ్డు వెయ్యకుండా ఉంటే బాగుండే ఇదేం తిప్పలు రా నాయనా అని చర్చించుకుంటున్నారు ఇదేంటి అని ఆశ్చర్యపోతున్నారా అవును నిజమే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న సంఘటన లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామం నుండి ముధోల్ మండలంలోని చింతకుంట తాండవరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు ఆదిలోనే హంసపాదు అన్నట్టు రోడ్డు వేసి అసంపూర్తిగా వదిలి ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ కస్సు బుస్సు మంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరైన రోడ్డు4.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 12 లక్షల రూపాయలు మంజూరైనప్పటికీ సదరు కాంట్రాక్టర్ గత వేసవిలో ఉండడంతో వానచోదకులు ఇబ్బంది పడుతున్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్య మో అధికారుల అలసత్వ మో తెలియదు కానీ ప్రజలు మాత్రం ఇబ్బంది పడుతున్నారు ఈ రోడ్డు వెంబడి చింతకుంట తండా ఎడబిడ్ నుండి భైన్సా వరకు ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారు ఇప్పటికైనా పనిని ప్రారంభించి ప్రజల కష్టాలను





తీర్చాలని అధికారులని ప్రయాణికులు వేడుకుంటున్నారు ఈ విషయమై రోడ్డు భవనాల శాఖ ఏఈ గారిని వివరణ కోరగా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారురిల

# గిరిజనుల చిరకాల స్వప్నం నె రవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**అమరవీరుల స్మారకం ఇంద్ర వెల్లి స్మృతి వనం**

**ఇంద్రవెల్లి అమరవీరుల కుటుం బాలకు అండగా ప్రభుత్వం**

**ఒక్కో కుటుంబానికి రూ 10 ల క్షల ట్రైకార్ యూనిట్**

**ఆదిలాబాద్ జిల్లా ఇం ఛార్జి మంత్రి జూపల్లికృష్ణారావు**

**ఆదిలాబాద్, బ్యూరో సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** భూమి కోసం విముక్తి కోసం దో పడికి వ్యతిరేకంగా తిరగబడి ఆసువులు బాసిన అమరవీరు ల స్మారకార్థం ఇంద్రవెల్లి లో స్మృతి వనాన్ని ఏర్పాటు చే యాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేల కు ఆ కళను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సై జ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. సీఎంగా అధి కార పగ్గాలు చేపట్టిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపా న్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉ త్తర్వులు జారీ చేశారని, అవస రమైన నిధులను కూడా వెంట నే మంజూరు చేశారని గుర్తు చే శారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశా మని తెలిపారు. ఈ స్మృతి వ నం వద్ద ఏటా ఆదివాసి అమ రులకు స్వేచ్ఛా



వాతావరణం లో నివాళులు అర్పించుకునేం దుకు ప్రభుత్వం అవకాశం ఇ చ్చిందని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూ ర్, ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి అ మరవీరుల కుటుంబ సభ్యుల కు రూ? 10 లక్షల విలువగల ట్రైకార్ యూనిట్ల పంపిణీ చేశారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన

**పిప్పర వాడలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం**

**హాజరైన ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి జూపల్లి**

**హర్షం వ్యక్తం చేసిన పేద కుటుంబ సభ్యులు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలన్నది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానమని తె లంగాణ రాష్ట్ర ఎక్సైజ్, సాం స్కృతిక, పర్యాటక శాఖ ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అ న్నారు. ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పిప్పర వాడ లో గురువారం ఇందిరమ్మ ఇళ్లను మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రారంభించారు. లబ్దిదా రులతో కలిసి గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో జీవిం చాలన్నది ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆలోచన అని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లతో



లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపిస్తు దన్నారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు నూతన వస్త్రాలను సమర్పించారు. దీంతో పేద కు కుటుంబాలకు చెందిన ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ నగేష్, తదితరులు పా ల్గొన్నారు.

## ఖానాపూర్ సిడిపిఓగా శ్రీలత

**బాధ్యతల స్వీకరణ**



**ఖానాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి )** సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఖానాపూర్ సిడిపిఓగా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు ఇదే కార్యాలయంలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీలతకు ప్రభుత్వం అదనపు బాధ్యతల ఉత్తర్వులను జరిచేసినట్లు తెలిపారు గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ తోటి ఉద్యోగ సిబ్బంది అంగన్వాడి ఉపాధ్యాయులు సమన్వయంగా బాధ్యతలు నిర్వర్తించి సమయపాలన పాటించాలన్నారు మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని శ్రీలత అన్నారు

## సత్తనపల్లిలో ఇందిరమ్మ కమిటీ సమావేశం ఎంపీడీవో రత్నాకర్ రావు



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి )** మండలంలోని సత్తనపల్లి, గోడల పంపు గ్రామ పంచాయతీలలో తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పట్ల ఆ కమిటీ సభ్యులచే గురువారం సమావేశాన్ని ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకరావు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గోడల పంపు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అక్కడ చేపడుతున్న ఇండ్ల నిర్మాణాల గూర్చి చర్చించారు అనంతరం సత్తెనపల్లి పంచాయతీలో నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించారు త్వరగా తినిర్మాణాలు పూర్తిచేసి బిల్లులు పొందాలన్నారు నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి సమస్యలున్న తమకు తెలుపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## గణపతి భక్తుల సామూహిక సత్యనారాయణ పూజ.



అదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి అదిలాబాద్ పట్టణంలో గణపతి నవరాత్రుల్లో మాల వేసుకున్న భక్తులు సామూహిక సత్యనారాయణ పూజ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో మొట్టమొదటిసారిగా 11 రోజులు గణపతి మాల వేసుకుని నియమ నిష్టలతో ఉండి, కాణిపాకం వెళ్లి మాల విరమణ చేసుకొని, అదిలాబాదులో గురువారం రిమ్స్ ఎదుట ఉన్న మహా గణపతి ఆలయంలో సామూహిక సత్యనారాయణ పూజ నిర్వహించి అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా మున్నూరుకాపు ప్రధాన కార్యదర్శి కళల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రసం రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు అరె రవి. నానందుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో డబ్బులు అడిగితే నేరుగా నా కు ఫోన్ చేయండి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి
ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతి వం ప్రారంభోత్సవం
మంత్రి తోపాటు పర్యటనలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11,( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృ ద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలంగాణ రా ష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎ క్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృ ష్ణారావు అన్నారు.గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిం చిన మంత్రి పలు సంక్షేమ, అ భివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించారు. బోథ్ లో నిర్వహించి న కార్యక్రమంలో మంత్రి పాల్గొ ని పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను, ఇం దిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల ను అందజేశారు. అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూ పం వద్ద స్మృతి వనాన్ని ప్రారం భించారు. అమరవీరుల కు టుంబ సభ్యులకు ట్రా క్టర్ యూనిట్లను పంపిణీ చేశారు. తదనంతరం ఇంద్రవెల్లి వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఏ ర్పాటుచేసిన కార్యక్రమంలో ల బ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చే శారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్దిదారులను అ ధికారులు కానీ, ప్రజాప్రతి నిధు లు ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసు కుంటామ ని, అలా ఎవరైనా డబ్బులు అ డిగితే నేరుగా నాకు ఫోన్ చే యాలని తన నంబర్ ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావు అం దజేశారు. అంతకుముందు ఇం ద్రవెల్లి స్థూపం వద్ద ఏర్పాటు చే సిన సమావేశంలో మంత్రి మా ట్లాడారు.భూమి కోసం విముక్తి కోసం దోపిడికి వ్యతిరేకంగా తి రగబడి అసువులు బాసిన అ మరవీరుల స్మారకార్థం ఇంద్ర వెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పా టు చేయాలన్నది ఇక్కడి గిరిజ నుల చిరకాల స్వప్నమని, ఎట్ట కేలకు ఆ కల నెరవేరిందని అ న్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన వెం టనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తి స్తూ ఉత్తర్వులు జారీ చేశారని, అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయ లతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృ తి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావర ణంలో నివాళులు



అర్పించుకు నేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు. ప్రజల జీ వన ప్రమాణాలను మెరుగు ప ర్చడానికి ప్రభుత్వ సంక్షేమ ప థకాలు మాత్రమే సరిపోవని, సామాజిక రుగ్మతలను రూపు మాపినప్పుడే నవ సమాజం నిర్మితమవుతుందని ఉద్బోధిం చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ దండే విట్ట ల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్, డిసిసిబి చైర్మన్ అడ్డి రెడ్డి, జిల్లా గ్రంధాలయం చైర్మన్ మ ల్లెపూల నర్సయ్య, టి పిసిసి ఉ పాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణు గోపాలా చారి, కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గ జేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్పీ అఖిల్ మ హాజాన్ తదితరులు పాల్గొన్నా రు.

# ఇచ్చిన ప్రతీ హామీలను నెర వేరుస్తా

ఏ ఆపద వచ్చినా అందుబా టులో ఉంటా
బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
పలు అభివృద్ధి పనులకు భూ మిపూజ



**సిరికొండ, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత ఎన్నికల ముందు తా ను ఇచ్చిన ప్రతీ హామీలను దశల వారీగా నెరవేరుస్తానని, రాజకీయాలకు అతీతంగా ఎ వరికి ఏ ఆపద వచ్చినా అం దుబాటులో ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నా రు.సిరికొండ మండల కేంద్రంలో గురువారం రూ. 1 కోటి 20 ల క్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నీ ఈ సందర్భంగా గ్రా మస్తులు డప్పు వాయిద్యాలు డీజెతో నృత్యాలు చేస్తూ ఘ నంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 22 లక్షలు, ఉర్దూ స్కూల్ ప్రహరీ నిర్మాణానికి రూ. 15 లక్షలు, పొలం బాటలకు రూ. 30 లక్షలు, బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్ష లు, సీసీ రోడ్లు 20 లక్షలు, గణే ష్ మండపం 5 లక్షలు, మైనార్టీ కమిటీ హాల్ రూ. 3 లక్షలతో కూడిన పనులకు భూమి పూ జ చేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు ఎమ్మెల్యే శాలువాలతో ఘణం గా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కచ్చితంగా గ్రా మానికి ఇచ్చిన ప్రతీ హామీ నెర వే ర్చుకుంటానని, ఏ ఆపద వ చ్చిన అనిల్ అన్న ఉన్నాడనే ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మం దలాల నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి ఘన స్వాగ తం పలికిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** జిల్లా పర్యటనకు విచ్చేసిన తె లంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , పర్యాటక శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆదిలా బాద్ లో ఘన స్వాగతం లభిం చింది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పా ర్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మావ ల బైపాస్ వద్ద పూల బొకే అం దించి ఘన స్వాగతం పలికా రు. శాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక పెన్ గంగా అతిథి గృహం వరకు ర్యాలీగా తరలి వచ్చారు.

## ఇంద్రవెల్లి స్మృతి వనంలో నివాళులర్పించిన మంత్రి జూపల్లి అధికార పార్టీ నేతలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతి వనంలోని స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి అదిలాబాద్ ఇన్చార్జి జూపల్లి కృష్ణారావు గురువారం స్మృతి వనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా స్తూపం వద్ద భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడి అమరులైన వారికిఖానాపూర్ నియోజకవర్గశాసన సభ్యులు ఆదివాసీ పోరుబిడ్డ వెడ్మ బొజ్జుపటేల్ అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు దగెడెం నాగేష్ సహా అధికార పార్టీ నేతలు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ తో పాటు నాయకులు మార్సు కోల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షునికి పరామర్శ



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గురువారం రోజున నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ తండ్రి ఇటీవల మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ నిర్మల్ ఇంచార్జ్ రామ్ కిషన్ రెడ్డి,ఈటల శ్రీనివాస్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తపరిచారు. వారి వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్లు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మహేష్, మాజీ సర్పంచ్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మె రుగైన వైద్యం, విద్యనందించం డి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి)** ఆశ్రమ పాఠశాలల విద్యార్థు లకు మెరుగైన వైద్యం, విద్య నందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధి కారిని ఖుష్బు గుప్తా అన్నారు. బుధవారం ఐ.టి.డి.ఎ కార్యా లయం ఛాంబర్ లోని ఉమ్మడి జిల్లాల ఉప సంచాలకులు, స హాయ గిరిజన సంక్షేమ అధికా రులతో ఆశ్రమ పాఠశాలల ప ర్యవేక్షణ పై ప్రాజెక్టు అధికారిని సమీక్షి సమావేశం నిర్వహిచా రు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధి కారులను వివరాలు అడిగి తె లుసుకున్నారు. ఆశ్రమ పాఠశా లను పర్యవేక్షణలు ఎన్ని చేశా రని అడిగి తెలుసుకున్నారు. మొవాలడ్డు, విటమిన్ 'సి' ఐర న్ విలువ గల టాబ్లెట్లు విద్యా ర్థులకు సకాలంలో అందించే విధంగా చూడాలని ఆదేశించా రు. వసతి గృహాలలో రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాల ని, పాఠశాలలో క్రమం తప్ప కుండా ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని ఆదేశించారు. గిరి జన కోపరేటివ్ సొసైటీ ద్వారా ఆశ్రమ పాఠశాలలకు సరుకు ల సకాలంలో అదే విధంగా చ ర్యలతో పాటు గిరిజన సహా య సంక్షేమ అధికారులు ఎప్ప టికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. వసతి గృహాలలో ఆ వరణలో దోమల పొగ చేయిం చాలని అన్నారు.ఆరో ప్లాంట్ పని తీరుపై ఆరా తీశారు. ఏదై నా సమస్య ఉంటే రిపేరు చే యించాలని తెలిపారు. ప్రిన్సి పాల్ రూం లో స్కూల్ ఆవరణ లో ఉన్న సీసీ కెమెరాలు పని చేసే విధంగా ఉండాలని తెలి పారు. ప్రతి పాఠశాల అల్పా హారం మధ్యాహ్న భోజనం రా త్రి భోజనం ఫోటోలు కచ్చితం గా గ్రూప్ లో పొందపరచాలని సహాయ గిరిజన సంక్షేమ అధి కారులను ఆదేశించారు. ప్రాజె క్టు అధికారిని ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ డైట్ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారా న్ని అందించాలని అన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధ న



చేయాలనీ, ఉపాధ్యాయు లకు తెలుపాలని అన్నారు. వ ర్షాల నేపథ్యంలో దోమల వల న వ్యాపించే డెంగ్యూ, మలేరి యా వంటి వ్యాధులు ప్రబల కుండా, వసతి గృహ పరిసరా లలో వర్షపు నీరు నిలువ కుం డా నిత్యం పారిశుధ్య కార్యక్ర మాలు చేపట్టాలని సూచించా రు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగు దొ డ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటగది పరిసరాలలో కూరగా యల నర్సరీ పెంచాలని, శాని టరీ నాప్కిన్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సం బంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. వర్షాకాలం కాబ ట్టి తరగతి గదిలో వసతి గృ హాలలో పై కప్పులను పరిశీ లి స్తూ ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని అధి కారులకు సూచించారు. ఉపా ధ్యాయుల హాజరు శాతం పరి శీలిస్తూ ఉండాలని గిరిజన సం క్షేమ శాఖ ఉపసంచాలకులను తెలిపారు.ఈ కార్యక్రమాలలో ఉమ్మడి జిల్లాల గిరిజన సంక్షే మ ఉప సంచాలకులు అంబా జీ, రమాదేవి, ఏటీడీఓలు, ఏ సి ఎం ఓ లు, తెలుగులో బాలి కల సంరక్షణ అధికారినిలు, అ దనపు వైద్య శాఖ అధికారి కా ర్యాలయం సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# మన్నూరు గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్

23 ద్విచక్ర వాహనాలు,1 ఆ టో, 1 మాక్స్ స్వాధీనం

10 లీటర్ల కల్లు స్వాధీనం

2 బెల్ట్ షాపులపై దాడులు

ప్రజల సంరక్షణ, భద్రతకై క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అం డ్ సెర్చ్)ల నిర్వహణ

సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ

100 మంది సిబ్బందితో ఉద యం 5 గంటల నుండి తనిఖీ లు

ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచన

అసాంఘిక కార్యకలాపాల ని ర్వాహణ చట్ట వ్యతిరేకంల

గంజాయి సేవించడం, పండి చడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరం

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహన ప్రమాదాల ను అరికట్టాలని సూచన

ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమం గా నిర్వహించడానికి కార్డెన్ అండ్ సెర్చ్ లను నిర్వహించ డం జరుగుతుందని ఆదిలా బాద్ ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆదేశాల మేరకు గురువా రం గుడిహత్నూర్ మండలం మ న్నూరు గ్రామం ఎస్సీ, బీసీ కాలనీల లో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యం లో దాదాపు 100 మంది పోలీ సులతో ఉదయం 5 గంటల నుండి కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించారు.



ఈ కార్యక్రమం లో సరైన ధ్రువపత్రాలు లేనటు వంటి 23 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోలు, ఒక మ్యాక్స్ ను తా త్కాలికంగా స్వాధీనం చేసుకు న్నారు. గ్రామంలో గంజాయి పై తనిఖీ, గంజాయి వల్ల కలుగు అనార్థల వల్ల అవగాహన క ల్పించారు. అదేవిధంగా ఈ తనిఖీలలో 2 బెల్ట షాపు లో 10 లీటర్ల కల్లు లభ్యమైనట్టు తెలిపారు. ప్రజలతో కమ్యూని టీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పాల్గొని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ గ్రామా లలో ఎలాంటి అసాంఘిక కా ర్యకలాపాలను నిర్వహించ కూ డదని, ముఖ్యంగా సీసీటీవీ కె మెరాల ప్రాధాన్యతను తెలియ జేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చే యాలని తెలిపారు. ట్రాఫిక్ ని యమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, దా నివల్ల ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చుని సూచించారు. గ్రా మాలలో నాటుసారా గంజా యి, గుడుంబా లాంటివి లేకుం డా అరికట్టాలని, అలాంటివి ని ర్వహిస్తే పోలీసుల దృష్టికి తీ సుకురావాలని తెలియజేశా రు. రాత్రి సమయాలలో అనవ సరంగా తిరగ రాదని, ఈ విటీ జింగ్, మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీ కాంత్, ఇచ్చోడ ఎస్సై వి పురు షోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ పెన్షనర్స్ భవన్ లో డి టి ఓ సరోజ కు సన్మానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పెన్షనర్స్ అసోసియేషన్ తరపున గురువారం జిల్లా కోశాధికారి సరోజ ను స్థానిక పెన్షనర్స్ భవనంలో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయటంలో, వాళ్ళ సమస్యలను పరిష్కరించటంలో డి.టి.ఓ చూపుతున్న చొరువ శ్లాఘనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఖానాపూర్ యూనిట్ అధ్యక్షుడు ఏనుగు అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో కోశాధికారి సమాలక్ష్మి నారాయణ, అసోసియేటెడ్ అధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుపడాల రాజగోపాల్ జిల్లా కౌన్సిలర్లు బి.కాంతారావు, ఆర్. రమేశ్, ఎస్. గణపతిరావు తదితరులు పాల్గొన్నారు. డి.టి.ఓ. సరోజాతో పాటు ఎస్.టి.ఓ రవిచంద్ర, రమేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ లను సన్మానించారు.

## కూలిన ఇల్లును పరిశీలించిన ఎంపీడీవో రాథోడ్ రాధ



**లక్ష్మణ చాంద, నవంబర్ 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని న్యూ కంజర్ గ్రామంలోని బంటు సాయవ్వ కూలిన ఇల్లును సందర్శించి గురువారం రోజున ఎంపీడీవో రాథోడ్ రాధ పరిశీలించారు. వారిని పునరావాస కేంద్రానికి తరలించారు. వారి కుటుంబానికి ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటి నిర్మాణ పనులు బేస్మెంట్ వరకు రావడంతో వారికి ఐకెపి ద్వారా లక్ష రూపాయల లోన్ మంజూరి కోసం ఆదేశించారు. అట్టి లోన్ ద్వారా ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ ఏఈని ఆదేశించారు. అనంతరం బాబాపూర్ గ్రామంలోని మేస్త్రీలకు సమావేశాన్ని నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అమీర్ ఖాన్, హౌసింగ్ ఏఈ, టి ఏ లు, కార్యదర్శులు మేస్త్రీలు పాల్గొన్నారు.

## అటవీ అధికారుల అమరవీరుల దినోత్సవం నివాళులర్పించిన అధికారులు



**ఖానాపూర్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** అటవీ సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తూ విధుల్లో అమరులైన ఉద్యోగుల సంస్మరణ దినోత్సవం గురువారం జరిగింది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ అటవీ విశాఖ కార్యాలయంలో ఎఫ్ బి ఓ కే శివకుమార్ ఎఫ్ ఎస్ ఓ రవీందర్ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రాణాలర్పించిన తంగినపల్లి సత్యనారాయణ స్మరిస్తూ ఆయన సేవల్ని కొనియాడారు అడవిని కాపాడడానికి ప్రాణ త్యాగం చేసిన వీరుల త్యాగం మరువలేని దని అన్నారు

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్య లు

గుడిహత్నూర్ లో ఇరు వర్గాల పై రెండు కేసులు నమోదు
రెండు కేసులలో ఏడుగురు నిం దితుల అరెస్టు, రిమాండ్
ఎలాంటి సందర్భంలో నైనా దా డు లకు పాల్పడితే చట్ట ప్రకా రం చర్యలు
సమాచారాన్ని పోలీసులదృష్టి కి తీసుకువచ్చి న్యాయ పరం గా పోరాడాలి
ఇచ్చోడ సిఐ బండారి రాజు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** మత విద్వేషాలను రెచ్చగొట్టే లా ప్రవర్తించిన ఇరువర్గాలకు చెందిన ఏడుగురి పై కేసు న మోదు చేసి అరెస్ట్ చేసి రిమాం డ్ కు తరలించినట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. మత విద్వేషాలను రెచ్చ గొట్టే లా ప్రవర్తించే వారిపై కఠిన చ ర్యలు తప్పవని ఆయన హె చ్చరించారు. ఎలాంటి సంద ర్భంలోనైనా దాడులకు పాల్ప డితే చట్టప్రకారం చర్యలు తీ సుకుంటామని, సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి న్యాయపరంగా పోరాడాలని సూచించారు. 9 న రాత్రి 11 గంటలకు గుడిహత్నూర్ గ్రా మానికి చెందిన మొహమ్మద్ స మీనా హైమాద్ గుడిహ త్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేశారు. ఆమె ఫిర్యాదులో, అదే రోజు సాయంత్రం 7.30 గంటలకు తన భర్త మద్యం తా గి ఇంటికి వచ్చి ఇంటి పనుల విషయంలో తగవు పెట్టుకు న్నాడని తెలిపారు. ఈ సమ యంలో సోను, బలేరావు సునీ ల్, కేంద్రే రాజేశ్వర్, నాగ్రోజే నా మ దేవ్,నిఖిల్, ఆడే మోహన్, కదం సాయి ఏ సాయినాథ్ అనే ఆరుగురు, మరికొందరు ఆమె ఇంటికి వచ్చి, గణేశుడిని అవమానించే విధంగా దూషణ లు చేయడంతో పాటు, తమ మతాన్ని కూడా దూషించారని తెలిపారు. అనంతరం వారు ఆమె భర్తను కొట్టి, లాగి బయ టకు తీసుకెళ్లి డ్రైనేజీలో తో సి, బట్టలు చింపి వేశారని ఫి ర్యాదులో పేర్కొన్నారు. భర్తను కాపాడేందుకు తాను, తన కు మారుడు మజీద్ ప్రయత్నించ గా, ఆ వ్యక్తులు తన బట్టలు చింపి, కుమారుడిని కూడా కొ ట్టారని ఫిర్యాదులో తెలిపారు. ఈ ఘటనపై గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి, నిందితులు బలేరావు సు నీల్, కేంద్రే రాజేశ్వర్, నాగ్రోజే నామదేవ్, నిఖిల్, ఆడే మోహ న్, కదం సాయి ఏ సాయినాథ్ లను అరెస్ట్ చేసి 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పం పంపినట్లు తెలిపారు. రెండవ కేసు అదే రోజు రాత్రి 11.30 గంట లకు గుడిహత్నూర్ గ్రామానికి చెందిన బలేరావు సునీల్ (42 ఏళ్లు, కూలీ, ఎస్సీ మహర్) కూడా పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేశారు. ఆయన ఫిర్యా దులో, మొహమ్మద్ హైమాద్ తరచూ మద్యం సేవించి తన భార్యతో గొడవలు పెట్టుకుం టూ, హిందూ దేవుళ్లను అవ మానించేలా దూషణలు చేస్తు న్నాడని పేర్కొన్నారు. 9 సా యంత్రం హైమాద్ గణపతి భగవంతున్ని అవమానించే విధంగా దూషణలు చేయగా, తాను వీడియో తీసి తన పరి చయులకు పంపినట్లు తెలిపా రు. తరువాత రాజేంద్ర ప్రసాద్, మోహన్, నిఖిల్ లతో కలిసి హైమాద్ ఇంటికి వెళ్లి ప్రశ్నించ గా, హైమాద్, అతని భార్య స మీనా వారిని దూషించి, దాడి చేశారని ఫిర్యాదులో వివరిం చారు. ఈ ఘటనపై కేసు న మోదు చేసి, నిందితుడు హై మాద్ ను అరెస్ట్ చేసి 14 రోజు లు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపనైనది ఎవరైనా మతపర మైన విద్వేషాలు రెచ్చగొట్టి శాం తి భద్రతలకు విగాతం కలిగిం చే విధంగా ప్రవర్తిస్తే వారిపై చ ట్టపరమైన కఠిన చర్యలు తీసు కోబడును. ప్రజలందరూ మత సామరస్యాన్ని పాటించాలని, ఎవరి మతాన్ని ఎవరు కూడా కించపరచకుండా, అవమానిం చకుండా ఉండాలని, వారి, వా రి దైవాలను ఎలాంటి దూషణ లకు చేయకుండా ఉండాలని, అలాంటివి ప్రజల దృష్టికి వస్తే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని పోలీసులు సరైన సమయంలో స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీ సుకుంటారని ఇచ్చోడ సీఐ బం డారి రాజు తెలిపారు.

# నకిలీ ఎలక్ట్రిక్ వైర్లు విక్రయించి న షాపు యజమాని అరెస్టు, రిమాండ్

నకిలీ వి గార్డ్ ఎలక్ట్రిక్ వైర్లు, గో ల్డ్ మెటల్ ఎలక్ట్రిక్ సాకెట్ బా క్సులు స్వాధీనం
కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని శివా జీ చౌక్ లో నకిలీ విగార్డ్ ఎలక్ట్రి క్ వైర్లు, గోల్డ్ మెటల్ ఎలక్ట్రిక్ సాకెట్లు విక్రయిస్తున్నారని వి శ్వసనీయ సమాచారం మేర కు ఆ షాపుపై దాడి చేసి వాటి ని స్వాధీనం చేసుకుని ఆ షా పు యజమాని పై కేసు నమో దు చేసినట్లు ఆదిలాబాద్ పట్ట ణ సిఐ బి.సునీల్ కుమార్ తె లిపారు. నిందితుడు దేవాసి హర్షన్ కృష్ణ ఎలక్ట్రికల్ షాప్ యజమాని, ఆదిలాబాద్, షా ప్ లో కొనుగోలు చేయగా వా రికి నకిలీ సామాగ్రి ఇచ్చి మో సం చేయడం జరిగిన




ఘటన లో కంపెనీ ప్రతినిధులు ఫిర్యా దు చేయగా, నిందితున్ని అరె స్టుచేసి రిమాండ్ కు తరలించ డం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఘటనలో ఎస్ఐ నాగనాథ్ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గురువారం రోజున నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ తండ్రి ఇటీవల మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. వారితోపాటు డీసీఎంఎస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమాంద్ అలీ, అల్లోల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచులు అట్ల రాంరెడ్డి, బిట్లింగు నారాయణ, మేకల రాజేందర్, ఆత్మ డైరెక్టర్లు సమ్మెట రవి, ఠాకూర్ కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, కొంతం గణేష్, ఎంఎ మతిన్, కిజార్, సిరిపురం రాజేశ్వర్, బిట్లింగు రజనీకాంత్, అస్గర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అదిలాబాదులో కూలిన కలెక్టరేట్ భవనం పై కప్పు



**అదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** అదిలాబాద్ జిల్లా కలెక్టర్ భవనంలోని ఓ పురాతన పై కప్పు కూలిపోయింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిజం కాలంనాటి ఈ భవనం శిథిల వ్యవస్థకు చేరింది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం భారీ వర్షానికి ఓ గది పైకప్పు కూలింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రదేశంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉద్యోగులు పిలుచుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## కడెం ప్రాజెక్టు 5గేట్లు ఎత్తిన అధికారులు

దిగువకు నీటి విడుదల



**కడెం, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా, ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వర ద ఉధృతి కొనసాగుతుంది. దీంతో గురువారం అధి కారు లు అప్రమత్తం అయి 5 గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతానికి నీటిని వదిలినట్లు తెలిపారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 44 091 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజె క్టు 5 గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 55565 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధి కారులు వదులు తున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 697.125 అడుగులు 3.994 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుం ది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాల కు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు అధికారులు సూచిస్తు న్నారు.

# త్వరలో దెబ్బతిన్న ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు


**వరద బాధితులను, రైతులను అన్ని విధాలు ఆదుకుంటాం**
**వరదల వల్ల నష్టపోయిన పం టల వివరాలను సమగ్రంగా సే కరించాలి**
**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**
**జిల్లాలో వరద నష్టం పై సమీక్ష**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులను రైతులను అన్ని విధాల ఆదు కుంటామని ఎలాంటి ఆందోళ న చెందవద్దని, పునరుద్ధరణ పనులు కూడా వేగవంతంగా చేపడతామని తెలంగాణ రా ష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాం స్కృతిక శాఖ, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో భారీ వ ర్షాలకు నష్టం వాటిల్లిన వాటి పై ఇంచార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్, శాసన సభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు లతో కలిసి సమీక్ష సమావేశ నిర్వహించా రు . ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ జిల్లాలో భారీ వర్షాలకు వర ద నష్టం వాటిల్లిన వివరాలను మంత్రికి వివరించారు. వ్యవ సాయ శాఖ లో 17, 496 ఎక రాలు, 12,775 మంది రైతుల కు నష్టం వాటిల్లిందని, ఆర్ అండ్ బి మిషన్ భగీరథ, పం చాయితీరాజ్, టి డబ్లు ఈ డి, ఐటిడిఏ, మున్సిపల్, ఇరిగేష న్, ఎన్ పిడిసిఎల్, శాఖలకు సంబంధించిన నష్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో నష్టం వాటిల్లిన నివేది కను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్తానని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా అన్ని సహాయక చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అలాగే రిమ్స్ ఆ సుపత్రి లో పెండింగ్ లో ఉన్న పనులను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపా రు.

# ఏ ప్రభుత్వం అయినా ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఏ ప్రభుత్వాలైన ప్రజల సంక్షే మం కోసమే పని చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన లో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే పా యల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఇందులో భాగంగా ఏ ర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బోరజ్ మండలం లోని పిప్పర్ వాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంది రమ్మ ఇళ్లు ప్రారంభించారు. కూలిన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం కూలిపోవడంతో కూ లిన ఏ సెక్షన్ భవనాన్ని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ పరిశీలించారు. పై కప్పు కూలిన విషయాన్ని తె లుసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు గురువారం రాత్రి కార్యాల యా నికి వెళ్లి కూలిన ప్రాంతాన్ని ప రిశీలించి అధికారులతో మాట్లా డి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కు న్నారు. ఎవరూ లేని సమయం లో భవనం గొప్ప కూలిపోవ డం అదృష్టమని పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ మంజూరు చేసిన సోష ల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని మం త్రి తో కలిసి ప్రారంభించిన బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**ఈ పాఠశాలలో చదవడానికి పిల్లలు పోటీ పడతారు**
**రాష్ట్ర స్థాయిలో మన సోషల్ వెల్ఫేర్ పాఠశాల పేరు నిల బెట్టాలి**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బోథ్ మండల కేంద్రం లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ. 4.15 కోట్లతో మంజూరు చేసిన వసతి గృహ ప్రారంభోత్సవానికి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భం గా పాఠశాల విద్యార్థినిలు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలోనే పాఠ శాలల అభివృద్ధి జరిగిందని, గురుకులాలకు మహర్దశ లభిం చిందని అన్నారు. ఈయొక్క బోథ్ సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో చక్కటి విద్యార్థులు బోధన పొందుతున్నారని, వారికి మ రింత సౌకర్యం కోసమే గత బీ ఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమం త్రి కేసీఆర్ రూ. 4 కోట్లతో వస తి గృహాన్ని మంజూరు చేశార ని అన్నారు. అదేవిధంగా పాఠ శాల ప్రహరీ గోడ పూర్తిగా శిథి లావస్థకు చేరిందని, దానిని మంజూరు చేయాలని,పిల్లల బట్టలు వాష్ చేయడానికి దోబీ ఘాట్ రూపంలో ఒక ప్లాట్ ఫా ర్మ్ నిర్మించాలని కోరారు.

## భారీ వర్షానికి కుప్ప కూలిన కలెక్టరేట్ ఏ సెక్షన్ గది

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్ లో భారీవర్షం వల్ల కలెక్టరేట్ లోని ఏ సెక్షన్ గది పైకప్పు కూ లింది. జిల్లాలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలతో కలెక్టర్ కార్యాల యంలోని స్లాబ్ కూలి పోయిం ది. ట్రెజరీ కార్యాలయం సమీ పంలో గల స్లాబ్ కూలడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులకు తృటిలో ప్ర మాదం తప్పింది. జిల్లా పర్యట నలో ఉన్న జిల్లా ఇంఛార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు అధికా రులతో సమీక్ష సమావేశం ని ర్వహించే కొద్దిసేపటి ముందు ఈ ఘటన చోటుచేసుకుంది. కలెక్టరేట్ లోని ఏ సెక్షన్ భవ నం ఉప్ప కూలిందన్న విషయా న్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా హుటాహుటిన ఘ టన స్థలానికి బయలుదేరి పరి శీలించారు.

## దాడి కి గురైన కాటం రాజు ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ వారి చేతిలో దాడికి గురై, తీవ్రంగా గాయపడి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని, డిశ్చార్జి అయిన కాటం రాజు ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు . ధైర్యము చెప్పి బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు .


## కోనేరు కోనప్ప ఆదేశాలతో సహాయం అందించిన నాయకులు...



**బెజ్జూర్సెప్టెంబర్11(ప్రజా జ్యోతి ) :**మండల కేంద్రంలోని గోల్కొండకు చెందిన మాజీ ఎంపీటీసీ న్యాయని భాగ్య తండ్రి మండిగా బుందాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. కోనేరు అభిమానులు నాయకులువారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కోనేరు కోనప్ప ఆదేశాలతో 2000 రూపాయల ఆర్థిక సహాయం 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుజాడి శేఖర్ వార్డు సభ్యులు షౌఖత్ అలీ నాయకులు తెలంగాణ జావిద్ అమిరుద్దీన్ తంగడపల్లి మహేష్ పుల్లూరి సతీష్ షేర్ ఖాన్ సర్జాద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు





**వరదల వల్ల నష్టపోయిన బాధి తులందరినీ ఆదుకుంటాం**

**అర్హులైన పేదలందరికీ ఇందిర మ్మ ఇళ్లు**

**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**బోథ్ లో ఇందిరమ్మ ఇళ్ల న మూనా భవనాన్ని ప్రారంభించి న మంత్రి**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11,( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ముఖ్యంగా రైతులు ఏమాత్రం కలత చందవద్దని బాధితులందరినీ అన్ని విధాల ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర మద్య నిషేధం ఎక్సైజ్ పర్యాటకం సాంస్కృతిక పురా వస్తు శాస్త్రం శాఖ ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇన్చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం బోథ్ లో మండల రిసోర్స్ సెంటర్ ప్రాం గణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మం త్రి జూపల్లి కృష్ణారావు ప్రారం భించారు. ఇంటి లోపల డిజై న్, సౌకర్యాలను పరిశీలించా రు. ప్రభుత్వం చేపట్టిన ఇందిర మ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి మండలానికి ఒక మోడల్ హౌ స్ నిర్మాణ పనులు చేపడుతు న్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగే ష్, ఎమ్మెల్సీ దండె విఠల్ తది తరులు పాల్గొన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల (బాలిక ల) లో 4 కోట్ల 15 లక్షలతో ని ర్మించిన డార్మెటరీని నిషేధం ఎక్సైజ్ పర్యాటకం సంస్కృ తి ,పురావస్తు శాస్త్ర ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రా రంభించారు. చది వి ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని, తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎంతో కష్టపడి చదివిస్తున్నా రని తెలిపారు.అంతకుముందు విద్యార్థులతో మాట్లాడిస్తు పా ఠశాలలో మౌళిక వసతుల తో పాటు మెనూ ప్రకారం భోజ నం, విద్యార్థుల పట్ల ఉపాధ్యా యులు చూపిస్తున్న తీరును అ డిగి తెలుసుకున్నారు. అనంత రం స్థానికంగా పరిచయ గార్డెన్ లో పివిటిజి లబ్ధిదారులకు,ఇం దిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను, మహిళా సంఘాల కు ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ, నూతన రేషన్ కార్డు లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ఎవరైనా లంచం అడిగిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి డబ్బులు అడిగితే 9848014 089 ఈ నెంబర్ కు మేసేజ్ చే యాలనీ, ఆయా శాఖలలో వ చ్చిన దరఖాస్తులు ఏ అధికారి దగ్గర పెండింగ్ ఉంచకుండా వారం, పక్షం రోజుల్లో పరిష్క రిం చాలని ఆన్నారు. ప్రజాపా లన లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. తరతరాలు తా తాముత్తాతల నుండి పూరి గు డిసెల్లో ఉన్న ప్రజలకు ఇందిర మ్మ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యం తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చే పట్టడం జరుగుతుందని అన్నా రు. బోథ్ నియోజక వర్గంలో పే దవారి కలలను సాకారం చేసేం దుకు 5 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింద ని, ఒక్కొక్క ఇళ్లు 5 లక్షలతో ని ర్మించడం జరుగుతుందని, ఒ క్క బోథ్ నియోజక వర్గానికి 250 కోట్లు ఖర్చు చేయడం జ రుగుతుందని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్లు కట్టుకోలేని వారికి మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి కట్టిం చే ఏర్పాట్లు చేయడం జరుగు తుందని అన్నారు.బోథ్ నియో జక వర్గంలో కొత్త రేషన్ కార్డు లు 13 వేల మంది రేషన్ కార్డు లలో 10, 280 రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, కళ్యాణ లక్ష్మీ ,శాధుముభారక్ చెక్కుల విషయం లో జాప్యం లేకుండా పంచాయితీ శాఖ ద్వారా సమావేశాలు నిర్వహిం చి, మీ సేవలో దరఖాస్తులు చే సుకొనేల చర్యలు చేపట్టి 15 రోజుల్లో చెక్కులు మంజూరు అయ్యేలా చూడాలని ఆన్నా రు. జిల్లాలో 60,534 మహిళా సంఘాలు ఉన్నాయని, వడ్డీ లే ని రుణాలు 4 కోట్ల 30 లక్షలు ఇవ్వడం, 159 సంఘాల ద్వా రా 1 కోటి 30 లక్షలు ఇందిర మ్మ ఇళ్ల రుణాలు, బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. మహిళలను కోటీ శ్వరులు చేసేందుకు ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ఇందిరమ్మ ఇళ్లు మం జూరు పత్రాలు పివిటిజి లబ్ధి దారులకు అందజేశారు. మహి ళా వికాస జిల్లా సమైక్య సం ఘాలకు 41,91,96,267 చె క్కును అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ దండే విఠ ల్, శాసన సభ్యులు అనిల్ జా దవ్, ప్రజా ప్రతినిధులు, అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.

# కాంగ్రెస్ పార్టీని వీడిన నెరడిగొం డ జి యువ నాయకుడు భూ మేష్

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



**సిరికొండ, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని నెరడి గొండ (జి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకు లు భూమేష్ తో పాటు గ్రామ స్తులు దాదాపు 50 మంది గురువారం అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆ హ్వానించారు. అనంతరం కాం గ్రెస్ యువ నాయకుడు భూ మేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నంత కాలం ఎక్కడ మోసపోతానో అన్న భయమే ఉండేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటనలు చూసి వారే ఈ బోథ్ నియోజకవర్గాని కి అభివృద్ధి చేయగలరని భా వించి బీఆర్ఎస్ పార్టీలో చేరా మని అన్నారు. అనంతరం ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ రానున్నది మన ప్రభు త్వమేనని, అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్, మా జీ ఉప సర్పంచ్ చందు లతో పాటు ఆయా మండలాల నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# ఆత్మహత్యలను దరిచేరనీయద్దు

**తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్**





**మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రపంచ ఆత్మహత్యల నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి నులకు అవగాహ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రంగు వేణు కుమార్.. "ఆత్మ హత్యలు నివారణ" , సలహాదారుడు గుండేటి యోగేశ్వర్ "జీవన నైపుణ్యాలు".. "ఆత్మవిశ్వాసమే మహాబలం" వివిధ అంశాలపై సైకాలజిస్టు అవగాహన కలిగించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం ద్వారా ప్రేరణ పొందిన పలువురు విద్యార్థులు తమ యొక్క జీవితంలో సాధించే లక్ష్యాలపై సానుకూలంగా స్పందించి ఆత్మహత్యలకు దూరంగా ఉంటామని సభాముఖంగా తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకాలజిస్ట్ అసోసియేషన్ ద్వారా బహుమతు లను అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాండురంగ శర్మ, అధ్యాపకులు అనూష, జ్యోతి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు విశ్రాంత పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలి

**కోల్ ఇండియా ఆల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం ముందు 15 న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి**

**బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి**

**మంచిర్యాల లో సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల ప్రత్యేక సమావేశం**







**మంచిర్యాల 11,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్డులో గల సీనియర్ సిటిజెన్స్ డే కేర్ సెంటర్ లో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రత్యేక సమావేశాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. బొగ్గు విశ్రాంత పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని కోల్ ఇండియా ఆల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం ముందు 15 న జరిగే ధర్నా ను జయప్రదం చేయడానికి గాను మంచిర్యాల లో సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వాహించారు . శ్రీరాంపూర్ , బెల్లంపల్లి, మందమర్రి లతో పాటు రామగుండము ఏరియాకు లో ఉన్న సంఘం నాయకులు కూడా ప్రత్యేకంగా పాల్గొన్నారు .ఈ సమావేశంలో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల కు సంబంధించిన పలు సమస్యలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు . తీర్మానాలు .........కోల్ ఇండియా , సింగరేణి విశ్రాంత బొగ్గు ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, కోల్ ఇండియా సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేస్తూ తీర్మానాలను చేయడం జరిగింది. ఈ సమావేశం లో గత 27 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువుభత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంచాలని తీర్మానించారు .అలాగే కనీస పెన్షన్ 15 వేలుగా చెల్లించాలని ,అధికారులకు మాదిరిగానే 2017 నుండి 20 లక్షల గ్రాట్యుటీ చెల్లించాలని, మాజీ అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలని తీర్మానించారు . ఏరియా హాస్పిటల్ లలో ఉచితంగానే బొగ్గు ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని, బీపీ , షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలని, అర్హులు అయినా విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, వైట్ రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇళ్లు లేదా 200 గజాల కాలి స్థలం ఇవ్వాలని, 60 సంవత్సరాలు పై బడిన బొగ్గు పెన్షన్ దారులకు , వయో వృద్ధులకు రైల్వే ట్రైన్ లలో , ఆర్టీసీ బసుల్లో గతం లో మాదిరిగానే రాయితీ లు కల్పించాలన్నారు . తెలంగాణ ముద్దు బిడ్డ, సికింద్రాబాద్ ఎంపీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తీర్మానం ద్వారా కోరారు ఈ నెల 15 న కోల్ ఇండియా, సింగరేణి ఏరియా లలో విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించడమైనది. సింగరేణి లో మారుపేర్ల సరి చేయాలని, ఈ సందర్భంగా విశ్రాంత బొగ్గు ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అని కరువు భత్యం తో కూడిన కోల్ మైన్స్ పెన్షన్ 50 శాతం పెంచాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదారి నర్సయ్య , సలహాదారులు మహేందర్ రాజు , పి పోశయ్య , సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ గోదావరిఖని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య , ప్రధాన కార్యదర్శి పట్నం సత్తయ్య , రంగిశెట్టి వెంకన్న , మొహమ్మద్ రఫీ , మందమర్రి అధ్యక్షులు ఆర్ కొమరయ్య , ఉపాధ్యక్షులు రామ్ రావేందర్ భవాని , నాయకులు రమేష్ , ఎల్లబోని గంగయ్య గద్దెరగాడి, మేకల రామయ్య శ్రీరాంపూర్ , రాజన్న గౌడ్ , విఘ్నేష్ , కుసుమ అంజయ్య , పి జగ్గారావు , బి కృష్ణ, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నాణాల ప్రదర్శన



**మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం హిస్టరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నాణాల ప్రదర్శనను నిర్వహించారు . ఈ ప్రదర్శనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి అనూష ,అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రాచీన రాజవంశాలకు చెందిన 28 నాణేలు ప్రదర్శించారు . ఇందులో బ్రిటిష్, సింగపూర్, ఎడ్వర్డ్ కాలంలో ఉన్న నాణేలు కూడా ఉండటం విశేషం . కళాశాలలో చదువుతున్న ఆర్ట్స్ ప్రథమ ,ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు నాణేలకు ఉన్నటువంటి చారిత్రక అంశాలను ఆసక్తికరంగా చక్కగా వివరించారు. మధ్యాహ్నం ప్రదర్శనను కళాశాలలో విద్యార్థినులు తరగతుల వారీగా సందర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించిన కళాశాల ప్రిన్సిపల్ ఆర్ట్స్ విద్యార్థినులకు ఇది ఎంతో ఉపయోగకరమని ,చరిత్రకు సంబంధించిన ఆధారాలలో నాణేలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు . ఈ ప్రదర్శనను చరిత్ర అధ్యాపకురాలు పి. సత్య రాణి ఆర్ట్స్ అధ్యాపకులు ఎం. జ్యోతి, నిఖిత లు నిర్వహించారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు...



**మందమర్రి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జిఎం ఎన్. రాధాకృష్ణతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యల పై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. సంస్థలో ఉద్యోగులు, కార్మికులు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేస్తే లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని అన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన కె.కె. ఉపరితల గని, పి.ఓ.బి. ప్లాంట్ లను సందర్శించి పనుల పురోగతిని నేరుగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్.ఓ. టు జీఎం విజయ ప్రసాద్, కె.కె.ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవితో పాటు ఏరియా సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ మాజీ చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) జే ఎన్ సింగ్ కు ఘనంగా వీడ్కోలు



**మంచిర్యాల 11,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) లో చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) గా విధులు నిర్వర్తించిన జె. ఎన్. సింగ్ కాంట్రాక్టు పీరియడ్ గత నెలలో ముగిసిన సందర్భంగా జే ఎన్ సింగ్ దంపతులను గురువారం ఎస్టిపిపి లో అధికారులు పూల మొక్కను, మెమెంటోను బహుకరించి ,శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు ఇచ్చారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు, మాజీ డైరెక్టర్ డి సత్యనారాయణ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడుతూ, జె ఎన్ సింగ్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి అధిపతిగా ఉంటూ ప్లాంట్ ను నిరంతరం సక్రమంగా పనిచేయడంలో ముఖ్య పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా ప్లాంటులో యువ ఇంజనీర్లకు వెన్ను దన్ను గా ఉంటూ, వారిలోని నైపుణ్యాలను వెలికితీసి ప్లాంటుకు ఉపయోగపడేలా చేసారని, ప్లాంట్ లో చిన్న, చిన్న సమస్యలు ఎదురైనప్పుడు ఆ విభాగానికి సంబంధించిన ఇంజనీర్లకు ముఖ్యమైన సలహాలు సూచనలు ఇచ్చే వారన్నారు . తద్వారా ప్లాంటును తిరిగి తొందరగా వినియోగంలోకి తీసుకరావడంలో అయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మాజీ డైరెక్టర్ డి సత్యనారా యణ రావు మాట్లాడుతూ, జె ఎన్ సింగ్ ప్లాంట్ లో సమస్య ఎదురైతే తక్షణమే అది రాత్రి అయినా, పగలైనా ఆ చోటికి వెళ్లి స్వయంగా పర్యవేక్షించడం అయన అంకిత భావాన్ని తెలుపుతుందన్నారు. అలాగే ప్లాంటును మరింతగా అభివృద్ధి చేయడంలో ముఖ్య సూచనలు ఇచ్చేవారన్నారు. ప్లాంట్ కు, కంపెనీకి జే ఎన్ సింగ్ చేసిన సేవలు మరువలేమన్నారు ..ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి , ఎస్టోటు డైరెక్టర్ ఎస్వి రామ మూర్తి , జీఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులు, జీఎం (పిపిఎస్) ఎం. నరసింహ రావు, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివా, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్ , ఎజీఎం(ఈ అండ్ అండ్ ఎం) లు మదన్ మోహన్ , ఎస్ శ్రీనివాస్ లు , డీజీఎం (సివిల్) అజజుల్ల ఖాన్ , డీజీఎం(ఈఅండ్ ఎం) డి పంతులా, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న టెక్నాలజీ తరంలో కూడా మారని బుద్దులు పోనీ కుల వ్యతిరేక వివక్ష

**గ్రామాన్ని బగుచేయాల్సిన గ్రామ పటేల్ వివాదాస్పదంగా మారడా**

**మూడో భాగంలో అంగన్వాడీ వర్సెస్ గ్రామ పటేల్ తో ప్రజాజ్యోతి ప్రత్యేక నిజానిజాలు తెలుసుకునే ప్రయత్నం**

**దళిత అంగన్వాడీ టీచర్ మాకొద్దు కొందరి గ్రామస్తుల నిరసన మలుపులు**

**కట్టుకథలో అంగన్వాడీ టీచర్ అనారోగ్యానికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యుల ఆవేదన**

**ఇన్వెస్టిగేషన్ ..సంచిక రెండో భాగం**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని చిన్న బెండరాలో కుల వివక్ష వ్యతిరేకంతో అక్కడి అంగన్వాడీ టీచర్ లక్ష్మీ అణచివేతకు మనోవేదనకు తీవ్రస్థాయిలో గురవుతున్నారు. గ్రామ పటేల్ అయిన మల్లు ఆయన తనయుడు భీంరావు కుల వ్యతిరేకం వ్యవస్థను అక్కడ గ్రామ ప్రజలకు నూరిపోస్తున్నారు. చిన్న పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుటున్నారు. అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. కులమత బేదాలను ఆయన సృష్టిస్తున్నారు. తనను వ్యతిరేకించి మాట్లాడిన వారిని ఊరికి దూరంగా వెలివేయడం వంటివి చేస్తున్నారని పలువురు చర్చించికుంటున్నారు. ఇక్కడి పరిస్థితులను గమనించిన అంగన్వాడీ టీచర్ పటేల్ ని ప్రశ్నించడంతో మొదలైన సంఘటన తీవ్రస్థాయిలో మలుపులు తిరుగుతోంది. ఇప్పటికీ సోషల్ మీడియాలో ప్రత్యేక్షం అవుతూనే ఉంది పట్టించుకోని అధికారులను బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో ఒకరోజు పటేల్ అంగన్వాడీని గుడ్లు అడిగితే నీకెందుకు ఇవ్వాలని నేను పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఇస్తాను అనడంలో పటేల్ నా ముందే మాట్లాడుతావా నన్నే నా మాట తిస్తావా ఇదే అంగన్వాడీ కి శాపంగా మారింది. మాదిగ దళిత అంగన్వాడీ టీచర్ ఒక్కత్తే మనల్ని గెలుస్తుందా అంటూ హుటాహుటిన సర్పంచ్ కక్షసాధింపు చర్యగా పంచాయతీలు ఇతర సమావేశాలు చేశాలతో తీవ్రంగా ఆమెను మానసికంగా వేధింపులకు గురి చేశారని అంగన్వాడీ మీడియా వెళ్లగక్కారు. దీంతో ఐదు సంవత్సరాలుగా ఆమెను ఎలాగైనా ఇక్కడి నుంచి వెల్లగొట్టలని ఆ పటేల్ తనయుడు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు బాధితులు అనుమానిస్తున్నారు. ఒకరు మూడు నెలలు, ఒకరు ఆరు నెలలు అంటూ ఆమెపై అబాన్డాలు వేస్తున్నారని తెలిపారు. ఇక సెట్ అవ్వదని వారు ఏకంగా కొందరితో నిరసనలు అంగన్వాడీ భవనము లో మందు తాగడం అంగన్వాడీ కేంద్రం తలుపులు, తాళాలు పగుల గొట్టడం ఇలా నానా ప్రయత్నాలు చేస్తున్నారని అంగన్వాడీ టీచర్ వాపోయారు. ఇలాంటి పరిస్థితులు అవమానాలు నాలాంటి దుస్థితి రాకూడదని ఆమె ఆందోళన చెందుతున్నారు. పరువు పోయిందని ఎక్కడికి పోయిన తనకు కుల ప్రభావం అంటా గట్టారని లక్ష్మీ కన్నీటి పర్యంతం అయ్యారు. న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ కుల వివక్ష ఎందుకు పిల్లలను బాల్ బడికి పంపండి:అంగన్వాడీ టీచర్ లక్ష్మీ వాంకిడి మండలం చిన్న బెండరాలో అంగన్వాడీ టీచర్ మాకొద్దు అంటూ గ్రామ పటేల్ కుల వివక్ష చూపుతూ అంగన్వాడీకి పిల్లలను పంపిన వారికి నిబంధనలు పెట్టాడు. కొందరితో నిరసన తెలిపారు. పిల్లలను బాల్ బడికి పంపండని ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం దళిత అంగన్వాడీ టీచర్ ఇగురపు లక్ష్మీ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పిల్లలను పంపండి అంటూ గ్రామస్థులను ప్రాధేయపడుతున్నారు. ఈ సన్నివేశం పలువురిని కలచివేస్తుంది. దళిత మహిళ అంగన్వాడీ టీచర్ పై ఈ కుల వివక్ష ఎందుకని,దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని, స్పందించాలని న్యాయం చేయాలని అంగన్వాడీ టీచర్ లక్ష్మీ కోరారు. దళిత అంగన్వాడీ టీచర్ లక్ష్మీకి న్యాయం జరగక పోతే ఎంతవరకైనా సిద్ధం ఏంఆర్పిస్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాల నారాయణ వాంకిడి మండల కేంద్రంలోని చిన్న బెండరా గ్రామ పటేల్ పై మండిపడ్డ ఏంఆర్పిస్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాల నారాయణ. చిన్న బెండరా గ్రామంలోని గ్రామ పటేల్ అక్కడి అంగన్వాడీ టీచర్ అయిన ఇగురపు లక్ష్మిని కుల వివక్ష చూపుతూ కొందరిని ఆకట్టుకుని పటేల్ అయినందున నిబంధనలు పెడుతూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. చిన్న పిల్లలకు ఇచ్చేటటువంటి కోడిగుడ్లని గ్రామ పటేల్ కు కెందుకివ్వాలి అని ప్రశ్నిచినందుకు పగ సాధిస్తున్నాడని విమర్శించారు. ఒక దళిత మహిల టీచర్ ను ఇంతలా ఇబ్బందులు, బదిలీ పన్నగాలు పన్నడం అనేది మానసికంగా వేదిస్తున్నటు వంటి వారి మీద ఎస్సి,ఎస్సి అట్రాసిటీ కేసు పెట్టాలని, లేదా గ్రామపటేల్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలిపారు. పెరుగుతున్న టెక్నాలజీ కాలంలో కూడా ఇప్పుడు కూడా ఈ కుల వివక్ష ఏంటని ఆయన కంగుతిన్నారు. ఆయన మండి పడ్డారు. అంగన్వాడీ టీచర్ కు సంపూర్ణ మద్దత్తుగా ఎంఆర్పీఎస్ ఇస్తుందని, ఆయన మీడియా ముందు తెలియ



పరిచారు. పైస్థాయి అధికారులు, ఉన్నంతధికారులు,రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు. ఈ విషయాన్ని గమనించి తగు న్యాయం తగు చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ఏంఆర్పీఎస్ తరపున పెద్ద మొత్తంలో న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన మీడియా ముందు కర ఖండిగా చెప్పారు. చిన్న బెండరాలో ఒక మాదిగ కులానికి చెందిన లక్ష్మి అంగనవాడి టీచర్ ఒక టీచర్ గా వారి మధ్యలో ప్రభుత్వం తరపున సేవలందించడం కొంతమంది బీసీ కుల నాయకులకు నచ్చడం లేదు దీనిని దృష్టిలో పెట్టుకొని ఆ టీచర్ ని బదిలీ చేయాలని ఉన్నారు. గ్రామ పటేల్ కోడిగుడ్లు అడుగుతే ఇవ్వనందుకు పగబట్టి ఈ దుశ్చర్యకు పూనుకున్నాడు. దానికి మద్దతుగా కొంతమంది నాయకులు నిలిచినారని ఆరోపించారు. దళిత సంఘాల తరపున మా యొక్క ఎంఆర్పిఎస్ మాదిగ దండోరా తరపున మాదిగ కులానికి చెందిన అంగన్వాడి టీచర్ లక్ష్మికి సంపూర్ణ మద్దతిస్తున్నాం అని పేర్కొన్నారు. ఆమెను అక్కడి నుండి బదిలీ చేస్తే మా ఆత్మ గౌరవం కించపరిచినట్టే దీనిని ఎంతమందైతే ప్రోత్సహిస్తున్నారో అందరి పైన కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయుటకు కలెక్టర్ వరకు వెళ్తాం లేదా ఎస్సీ ఎస్టీ స్టేట్ కమిషన్ దగ్గరికి వెళ్తాం ఖబర్దార్ కుల అహంకార దళిత ద్రోహులరా అంటూ తెలిపారు. అందరికి మంచిదని నారాయణ ఆయన మాటల్లో మరిన్ని కుల వ్యతిరేకబేధం ఉన్న వారికీ వివరించాడు. పటేల్ కి గుడ్లు ఇయ్యని పాపానికి తతంగం అన్నారు. అస్సలు చిన్న బెండరా లో ఏం జరుగుతోందని అంతులేని ప్రశ్నగా మలుపు తిరిగింది. కొందరు గ్రామస్తులు చేసిన అంగన్వాడీ మాకొద్దు పిల్లలను తొలం అనేది ఎంతవరకు సమంజసమని పలువురు సంఘాలు ప్రశ్నిస్తున్నారు. సక్రమంగా డ్యూటీ చేయకపోతే అధికారులకు పిర్యాదు చేస్తారా ఆరోపణలతో పరువు తీస్తారా అంటూ లక్ష్మీ అన్నారు. చిన్న బెండరా అంగన్వాడీ మాకొద్దు మలుపు కథలో అంతుచిక్కని రహస్యం గాథ అర్ధంకాని వ్యర్థంగా కొనసాగుతోంది. వాంకిడి మండలం చిన్న బెండార గ్రామంలో చోటుచేసున్న అంగన్వాడీ మాకొద్దు ఘటన తీవ్రస్థాయిలో మలుపులు టీచర్ గా గత ఇరవై సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ బిల్డింగ్ లెకపోయినా అద్దె భవనమ్లో పారశాల నెట్టు కొస్తున్నారు. తన గ్రామానికి దగ్గరలో ఉన్న చిన్న బెండార గ్రామానికి బదిలీ పై వచ్చారు. అదే ఆమెకు శాపంగా మారింది. గ్రామంలో దళిత అంగన్వాడీ టీచర్ ఏంటని మనం అందరం బిసి అని దళిత ఎందుకని కొందరు ఆమెను బదిలీ పై వచ్చినప్పటి నుంచి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అద్దె భవనం కాబట్టి కొందరు వారికి ఇష్టం వచ్చిన విదంగా భవనంలో మందు తాగి అక్కడే సీసాలను పగుల గొట్టి, ఇతర వస్తులను ద్వంసం చేయడం వంటివి చేసే వారు. ఏంటని ప్రశ్నిస్తే తిరిగి వారే నిన్ను సస్పెండ్ చేయిస్తాము మేము అంతా బిసి వాళ్ళం నువ్వు ఒక్క దానివే ఏం చేస్తావు. ఊరు పటేల్ తలచుకుంటే ఊరు వాళ్ళంతా నా వైపే ఉంటారు. లేదంటే ఊరు నుంచి వెలివేసి ఐదు వేల నుండి జరిణామా విధిస్తారని గ్రామస్తులు భయపడుతున్నారు. ఇదే అదునుగా చేసుకున్న అక్కడి పటేల్ కొందరిని ఆకట్టుకునే తాను చెప్పినట్లు వినకపోతే ఆరోపణలు చేస్తూ ఈ అంగన్వాడీ మాకొద్దు రావడం లేదు ఇయ్యడం లేదంటూ వచ్చిన పిల్లలను లాక్కెళ్లి పోవడం రానివ్వకుండా చేయడం పిల్లలను పంపిన వారిని ఊరి నుంచి వెలివేయడం వంటివి గుప్పుచప్పుడుగా చేయడంతో పటేల్ అన్నదే తీర్పు తాను చేసిందే వేదం న్యాయం రాజ్యాంగ విరుద్ధం అయిన ఒక దళిత మహిళలను వద్దంటూ విధులకు. కూడి గుడ్లు ఇయ్యనందుకు ఆరోపణలు కక్షసాధింపు చర్యగా ఎలాగైనా బదిలీ చేద్దామని బిసి అంగన్వాడీ టీచర్ కావాలని, బిసి ఆయా కావాలని వారి అనుకున్న లక్ష్యాన్ని సాధించ డానికి దళిత అంగన్వాడీ టీచర్ ను కొందరు ఆరోపణలతో అవమానించడం తనను వేదనకు గురి చేస్తున్నారని అంగన్వాడీ టీచర్ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారించి దళిత అంగన్వాడీ టీచర్ కు న్యాయం చేయాలని కోరారు. ఇక్కడ కనీసం ఆయా కూడా లేకపోవడంతో అంగన్వాడీ టీచర్ నే ఆయా, టీచర్ దళిత మాదిగ జాతికి చెందినది వండిపెడితే మన పిల్లలు తినాలా అంటూ పటేల్ ఊగి పోయారు. దీనిపై ఓ సమావేశం ఏర్పాటు చేసి అందరితో కొందరు ఏకమై మీడియాలో, సోషల్ మీడియాలో తనపై మనం ఇలా అలా లేదని చెబితే ఆమెను ఇక్కడ నుంచి అధికారులు బదిలీ చేస్తారని కంకణం కట్టుకున్నారు. ప్లానింగ్ పన్నగాలు పన్నారు. భీమ్ రావు,రమేష్,జయరామ్, మోతిరావు, శేఖర్,శ్యామ్రావ్, తులాసిరామ్. ఈ గ్రామస్తులు తనను వెతిరే కిస్తున్నట్లు అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ఆరోపించారు. విల్లు మిగతా వాళ్ళను రెచ్చగొట్టి తనపై ఆరోపణలు బదిలీ చేయాలని చూస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు. పారశాల భవనం మంజూరు ఐనప్పటికి వాళ్ళు స్థలాన్ని ఇవ్వకుండా బిసి టీచర్ వచ్చే వరకు ఇయ్యొద్దని చేస్తున్నారని ఆరోపించారు. ఆ గ్రామ పటేల్పై చర్యలు తీసుకుంటారా లేదా? చిన్న బెండర గ్రామంలో దళిత అంగన్వాడీ టీచర్ ను. మానసికంగా హింసిస్తున్న అదే గ్రామానికి చెందిన గ్రామ పటేల్ తనయుడిపై చర్యలు తీసుకుంటారా లేదా తెలియని రహస్యమే గమనార్హం. అనుభవం లేదు. ఆలోచన అంతకంటే లేదు లక్కీ డ్రా మాదిరిగా ఎన్నిక చిట్టీలు వేస్తారు. గ్రామంలో అందరు కలసి ఎవరి పేరు చిట్టి లో ఎలితే వారు. డబ్బులు కడితే వారే గ్రామ పటేల్. ఇక పోతే. పటేల్ చెప్పినట్టు వినక పోతే. గ్రామం నుండి వెలివేస్తారు. మళ్ళీ గ్రామంలో రావాలన్న వారి కులంలో కలవాలి. గ్రామంలో ఏ కార్యక్రమనికి రావల్లన్న. డబ్బులు కట్టాలి. పటేల్ కి. ఇది .ఈ గ్రామంలోని రూల్స్ నియమాలు. అంగన్వాడీ టీచర్ దళితురాలు. ఆయా లేదు. ఒక దళితురాలు వండిన వంట మన పిల్లలకు తినిపిస్తార. అంటూ గ్రామ పటేల్. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అంటూ అంగన్వాడీ టీచర్. ఇగురపు లక్ష్మి. మీడియా ముందు. కన్నీరు మున్నిరయ్యరు. టీచర్ మీడియా మిత్రులకు తన గోడు విల పిస్తుంటే. వారికల్ల లో నీళ్లు వచ్చాయి. చిన్న పెద్ద ఎవరు కూడా. అంగన్వాడీ కేంద్రం వద్ద కనిపించకూడదు. ఇదే న హామీ అంటూ. గ్రామ పటేల్.సినిమాలో తరహా. రెచ్చి పోతున్నాడు. అంగన్వాడీ కేంద్రం లోకి పిల్లలను. రానివ్వకుండా. వారి భవిషత్తు తో ఆడుకుంటున్న. చిన్న బెండర గ్రామ పటేల్ పై. చట్టపరమైన చెర్యలు. పై అధికారిక యంత్రంగం. వెంటనే తీసుకొని. తనకు న్యాయం చేయాలనీ అంగన్వాడీ. టీచర్ లక్ష్మి వేడుకుంటున్నా అంటూ మీడియా మిత్రులకు. తెలియ పరచ్చారు. రెండోబాగం మరో ప్రజాజ్యోతి సంచికలో చిన్న బెండరా దళిత అంగన్వాడీ టీచర్ మలుపు కథ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని కొందరి గ్రామస్థులతో కలసి పటేల్ ఏ.సీడీపీఓకు ఫిర్యాదు చేశారు. అందులోని ఆరోపణలు ఫిర్యాదు ని తీసుకున్న అధికారిని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీసుకున్నారు. వివరాలు తీసుకున్న ఆమె అయోమయ పరిస్థితుల్లో ఉన్నట్లు సమాచారం.

# ఎస్టిపిపిలో ప్లాంటు నిర్మాణ దశ నుంచి ప్లాంటు పూర్తయ్యే వరకు అనేక రకాలుగా తన సేవలు అందించారు .

జిఎం (ఎస్టిపిపి) కే శ్రీనివాసులు


బదిలీ పై వెళ్తున్న అధికారి సముద్రాల శ్రీనివాస్ కు సన్మానం



**మంచిర్యాల 11,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** సముద్రాల శ్రీనివాస్ ఎస్టిపిపిలో ప్లాంటు నిర్మాణ దశ నుంచి ప్లాంటు పూర్తయ్యే వరకు అనేక రకాలుగా తన సేవలు అందించారని , ప్లాంటు ఉద్యోగులతో సౌమ్యంగా ఉంటూ, అధికారులతో స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగించారని, జిఎం (ఎస్టిపిపి) కే శ్రీనివాసులు అన్నారు . ఎస్టిపిపిలో బాయిలర్ డిపార్టుమెంటు లో డీవైఎస్ఇ (ఈఅండ్ ఎం) గా, సిఎంఓఏఐ, ఎస్టిపిపి ప్రెసిడెంట్ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ పై కార్పొరేట్ ఆఫీస్, కొత్తగూడెం కు వెళ్తున్న సముద్రాల శ్రీనివాస్ ను ఉద్యోగులు గురువారం ఎస్టిపిపి లో ఘనంగా సన్మానించారు . ఎస్టిపిపి లోని పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు . అధికారులు , ఉద్యోగులు సముద్రాల శ్రీనివాస్ తో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జిఎం (ఎస్టిపిపి) కే శ్రీనివాసులు మాట్లాడుతూ, ఉద్యోగుల పిల్లల గురించి పార్క్, స్కూల్ బస్ చేసారన్నారు. అధికారుల సంఘం నాయకుడిగా ఉంటూ సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఎన్నో ప్రయోజనాలను అందించారని, సంస్థకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ, ఆయన తన విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తారని, ఏ పనినైనా నిబద్ధతతో చేసేవారని, ఎస్టిపిపిలో మౌలిక సదుపాయాల కోసం యాజమాన్యంతో మాట్లడి అనేక వసతులు కల్పించారని, ఆలయ కమిటి అధ్యక్షులుగా ఉంటూ, రామాలయ నిర్మాణంలో కృషి అభినందనియమన్నారు. ఉద్యోగుల పిల్లల కోసం స్కూల్ ఏర్పాటుకు చాలా శ్రమించి, అనుమతి తిసుకోచ్చారన్నారు. అధికారులకి బదిలీ అనేది సహజం అని, ఎక్కడికి వెళ్ళినా సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు . సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్టిపిపిలో ఇంత కాలం పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జిఎం (పిసిఎస్ ) ఎం. నరసింహ రావు, ఏఐటియుసి పిట్ సెక్రెటరి సత్యనారాయణ, సిఎంఓఏఐ బ్రాంచ్ సెక్రెటరి సంతోష్ కుమార్, ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్, ఎజీఎం(ఈ అండ్ ఎం) మదన్ మోహన్ , ఏజిఎం (సోలార్) ఎస్ శ్రీనివాస్ , డీజీఎం (సివిల్) అజుజుల్ల ఖాన్ , డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 42,739 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలి

- యాదగిరి సత్తయ్య..



**మందమర్రి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట బి.ఎం.ఎస్ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎం.ఎస్ సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని కార్మికుల సంక్షేమానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన 42,739 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలను 40 శాతం వాటాను కార్మికులకు పంచాలని, చెల్లింపు తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ చెల్లించాలని, సింగరేణి సంస్థలు రాజకీయ జోక్యం ఉండరాదని, పారిశ్రామిక చట్టాల ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాలని డిమాండ్ చేశారు. కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలని, సొంతింటి కోసం 250 గజాల భూమి, వడ్డీ లేని 50 లక్షల రూపాయల రుణం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, కారంపూడి శ్రీనివాసరాజు, చెట్టు వీరన్న, ఊరకొండ తిరుపతి, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు, సప్పిడి నరేష్, రవి సాగర్, పోతులూరి రాజేందర్, ఉగాది రాములు, శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు నల్ల సంగీత, వసంత, కమల, లక్ష్మి, కమల విజయ, ధనలక్ష్మి, సోకాసి సత్తక్క, బొంతల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమర వీరులకు అటవీ అభివృద్ధి సంస్థ నివాళులు




**జైపూర్: సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** అడవుల రక్షణ కు పాటుపడి అమరులైన అటవీ అధికారులకు, సిబ్బందికి నివాళు లు అర్పించారు. గురువారం అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో జైపూర్ లోని నీలగిరి ప్లాంటేషన్ లో జరిగిన కార్యక్రమంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరులైన అటవీ అధికారులు, సిబ్బంది చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ అడవుల రక్షణకు అందరూ సహకరించాలని, తద్వారా పర్యావరణానికి మేలు చేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి తో పాటు మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ జె. నరేష్, వాచర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి


మర్రి చెన్నారెడ్డి ఎచ్ ఆర్ డి లో పరిశ్రమల

శాఖ ఆధ్వర్యంలో సమావేశం



**మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి** పరిశ్రమల్లో రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని మేనేజ్మెంట్ పై దృష్టి సారించాలని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి అన్నారు .కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో ఉద్యోగ భద్రతపై అవగాహన కల్పించడానికి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రామ్ ను మర్రి చెన్నారెడ్డి ఎచ్ ఆర్ డి లో రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , పాశమైలారం సిగాచి ప్రమాదం అందరికీ పాఠం కావాలని, కేవలం 20 లక్షలతోనే ఆ ప్రమాదం నివారించవచ్చని, కానీ నిర్లక్ష్యం కారణంగా 53 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. కంపెనీల్లో జీరో ఆక్సిడెంట్ స్టాండర్డ్సు అమలు చేయాలని సూచించారు. రెడ్ కేటగిరీ కంపెనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సేఫ్టీ లోపాలు ఉంటే నోటీసులు ఇవ్వబోతున్నామని హెచ్చరించారు. ప్రతి నెల కార్మికులకు భద్రతపై ఒకరోజు శిక్షణ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కెమికల్, ఫార్మసిటికల్ కంపెనీల ప్రతినిధులు, ఐ టి ఐ కాలేజీల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు తీరు పరిశీలన



**జైపూర్: సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల చదువు తీరును ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు, జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను గురువారం ఆయన సందర్శించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు, పాఠశాలలోని ఏ ఎక్సెల్ ల్యాబ్ ను విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి భౌతిక శాస్త్రంలోని ప్రశ్నలను అడిగారు, విద్యార్థులు ఎలా ముందుకు వెళ్లాలి అనేది స్వయంగా వారు బోధించారు, దానితోపాటు పాఠశాలలోనే రికార్డులన్నింటినీ తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 15న వందే భారత్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కూడా కూత



**మంచిర్యాల, 11, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ఈ నెల 15 నుంచి వందే భారత్ ఎక్స్ప్రెస్ మంచిర్యాల రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దక్షిణ మధ్య రైల్వే ప్రజాసంబంధాల అధికారి శ్రీధర్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 15న నాగపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ మంచిర్యాల స్టేషన్లో ఉదయం 8:49 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి నాగపూర్ వైపు వెళ్లే రైలు మధ్యాహ్నం 3:37 గంటలకు మంచిర్యాలకు చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, కాజిపేట్, బల్లార్షా, నాగపూర్ వెళ్లే ప్రయాణికులకు ఉపయోగకరముగా ఉంటుంది.

# సిఐటీయు పిలుపుమేరకు సొంత ఇల్లు కావాలని ఓటు వేసిన కార్మికులు

**మంచిర్యాల, 11, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని గనుల వద్ద గురువారం కార్మికులు యూనియన్ లకు అతీతంగా పాల్గొని ఓటు వేశారు.విజయవంతం చేసిన కార్మికులందరికీ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ తరపున విప్లవ వందనాలని నాయకులు అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఓటింగ్ జరగకుండా సింగరేణి యాజమాన్యం ప్రయత్నం చేసిన వాటిని వ్యతిరేకిస్తూ బయట ఉన్న అందరు కార్మికులు వచ్చి తమ ఓటును వేశారని . రేపు జరగబోయే స్ట్రక్చర్ మీటింగ్ లో గెలిచిన యూనియన్స్ సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రయత్నం జరపాలన్నారు. అలాగే అన్ని సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని, తాము పెట్టిన మేనిఫెస్టో అంశాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్క కార్మికునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని, నేడు( శు




క్రవారం) ఉదయం అన్ని సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో కూడా నమూనా బ్యాలెట్ ద్వారా అభిప్రాయ సేకరణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్, నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, తోడే సుధాకర్, బెల్లం శ్రీధర్ ,పెరిక సదానందం, మెడివెల్లి శ్రీనివాస్, సాయిళ్ళ శ్రీనివాస్ ,కేసి పెద్ది శ్రీనివాస్, చిగురు లక్ష్మణ్, బొజ్జ నవీన్, వెంకటరెడ్డి, కిషన్ రెడ్డి ,ప్రవీణ్, నవీన్ ,సమ్మయ్య, రవీందర్ ప్రతి గని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**నస్పూర్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులుతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణానికి అనువైన స్థలాలను పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గుర్తించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. 2



సింగిల్ యూజ్ వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు. కమ్యూనిటీ కాంప్లెక్స్, చైల్డ్ కేర్ యూనిట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి గృహాలు, వృద్ధాశ్రమాలు, సి.సి.రోడ్లు, మురుగు కాలువలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి భవనం, ప్రహరీగోడలు, మూత్రశాలలు, త్రాగునీరు ఇతర నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పనలో పనులు వేగవంతం చేయాలని, ప్రారంభం కాని నిర్మాణాల కొరకు స్థలాలను గుర్తించాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) దత్త సాయి రైస్ మిల్లులోూూూ భారీగా రేషన్ బియ్యం

సిర్పూర్(టి)తాసిల్దార్ రహీముద్దీన్, ఎస్సై కమలాకర్

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్‌బి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండ లం మద్యలవాగు సమీపం లోని దత్తసాయి రైస్ మిల్లు లో భారిగా రేషన్ బియ్యం పట్టుకున్న తాసిల్దార్ రహీ ముద్దీన్,ఎస్ఐ కమలాకర్ పోలీ సులు- రెవెన్యూ అధి కారుల అంచనా ప్రకారం. సుమారు 50 క్వింటాళ్ల బియ్యం ఉంటుందని పంచనామా చేసిన అనం తరం పూర్తి వివరాలు వెల్లడిస్తామనిఅన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## ఆ పిల్లాడి ఆకలికి కల్మషం లేని ప్రేమ ఈ పిల్లాడి మనసు వెలకట్టలేని వజ్రం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** ఆ పిల్లాడి ఆకలికి కల్మషం లేని ప్రేమ ఈ పిల్లాడి మనసు వెలకట్టలేని వజ్రం అనే చెప్పాలి గ్రామ పటేల్ కంకణం కట్టుకున్నారు. అక్కడి అంగన్వాడీ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆ దళిత అంగన్వాడీ టీచర్ ఉన్నంతవరకు బదిలీ అయ్యేవరకు గ్రామస్తులెవరు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపొద్దని కొందరితో నిరసనకు గ్రామ పటేల్ తనయుడు దిగారు. ఎవరైనా పంపితే ఊరు నుండి వెలివేయడం, జరిమానా విధించడం లాంటిది అక్కడ నిబంధనలు అని తెలుస్తోంది. ఇవేవీ తనకు లెక్కచేయకుండా ఓ బాలుడు గురువారం అంగన్వాడీ కేంద్రానికి వచ్చి కడుపార భోజనం చేసి అక్షరాలు నేర్చుకున్నాడు. ఇది కదా అసలు సిసలైన కల్మషం లేని కులవివక్ష లేని పసి హృదయం అని ఆ అంగన్వాడీ టీచర్ లో ఆనంద బాష్పలు తిరిగాయి. వాంకిడి మండలంలోని చిన్న బెండరాలో కుల వివక్ష వ్యతిరేకంతో అక్కడి అంగన్వాడీ టీచర్ లక్ష్మీ అణచివేతకు గురవుతున్న విషయం తెలిసిందే.

## సిర్పూర్(టి)లో 5 లీటర్ల హెచ్పీ గ్యాస్ పాయింట్ ఆఫ్ సెల్లింగ్ కేంద్రాన్ని

**డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ తో కలిపి ప్రారంభించిన సెల్స్ ఆఫీసర్ అమెర్తియ దాస్**




**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 11ప్రజా జ్యోతి న్యూస్:** ప్రతినిధి:బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్తి మండల కేం ద్రంలోని బస్టాండ్ మెయిన్ రోడ్డు, అదేవిధంగా ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో ఉన్న సంపూర్ణ సూపర్ మార్కెట్లో ఐదు లీటర్ల హెచ్పీ గ్యాస్ పాయింట్ సెల్లింగ్ కేంద్రాన్ని డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వరంగల్ సేల్స్ ఏరియా సేల్స్ ఆఫీసర్ అమర్త్య దాస్ అనంతరం వారు మాట్లాడుతూ! సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో అప్ టు ఐదు లీటర్ల కమ ర్షియల్ గ్యాస్ అందుబాటు లో వ్యాపారస్తులు, లేబర్లు వివిధ వాహనాల డ్రైవర్లు అత్యవసరం ఉన్న ప్రతి ఒక్కరు ఈ యొక్క అప్ టు ఐదు లీటర్ల హెచ్పీ కమర్షియల్ గ్యాస్ ను తీసుకోవాలని అన్నారు. వేరే కంపెనీలో గ్యాస్ లు తీసుకొని మోసపోవద్దని ఇష్టాండెడ్ గ్యాస్ కమర్షి యల్ హెచ్పీ గ్యాస్ మాత్ర మే ఉంటుందని హెచ్పి కమర్షియల్ గ్యాస్ని వాడా లని అన్నారు.కావాల్సిన వారు సంపూర్ణ సూపర్ మార్కెట్ అదేవిధంగా హె చ్పీ గ్యాస్ డీలర్ మోహ మ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఏజెన్సీలో సంప్రదించి మీకు అందుబాటులో ఉన్న అప్ టు 5 లీటర్ల హెచ్పి కమర్షియల్ గ్యాస్ మాత్రమే తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన వరంగల్ సైన్స్ ఏరియా సేల్స్ ఆఫీసర్ అమర్త్య దాస్, హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సే న్ హెచ్.పీ గ్యాస్ వర్కర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.